విద్య, వైద్యంపై నిర్లక్ష్యం వద్దు

- తానూరు మండల సమావేశంలో ఎమ్మెల్యే రామారావ్‌పటేల్



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్

తానూరు: పేదప్రజలకు విద్య, వైద్యం అందించ డంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకుంటామని ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ జి.చంద్రకాంత్ అధ్యక్షతన తానూరు మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి విన్పించారు.

- మండలంలో యాసంగిలో 16,330 ఎకరాల్లో శనగ, 4,430 ఎకరాల్లో మొక్కజొన్న, 500 ఎక రాల్లో ఇతర పంటలు సాగు చేస్తున్నట్లు వ్యవసా యాధికారి గణేశ్ అన్నారు. 25 మందికి రైతు బీమా చెక్కులు అందించామని తెలిపారు.
- ప్రజాపాలనలో రేషన్‌కార్డుల కోసం 3,049 దర ఖాస్తులు అందాయని.. అనుబంధ గ్రామాల్లో రేషన్ దుకాణాల ఏర్పాటుకు ఉన్నతాధికారు లకు నివేదిక పంపినట్లు తహసీల్దార్ లింగం మూర్తి పేర్కొన్నారు.
- ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పృథ్వీ మాట్లాడుతుండగా తమ గ్రామాలకు భగీరథ నీరు సరఫరా కావడం లేదని జౌలా(బి), వడ్‌గాం సర్పంచ్‌లు సత్తప్ప, సంతోష్‌లు అడ్డుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే వేసవిలోగా నల్లాల ద్వారా ఇంటింటికీ నీళ్లు అందించాలని అధికారులకు సూచించారు.

ఎంఈవోపై సభ్యుల ఆగ్రహం..

- ఎంఈవో సుభాశ్ మాట్లాడుతుండగా మొగ్లి ఎం పీటీసీ సభ్యుడు లక్ష్మణ్, బెల్‌తరోడా సర్పంచ్ గోప సాయినాథ్, భోసి సర్పంచ్ ఆనంద్, కొలూరు సర్పంచ్ చంద్రకళ అడ్డుకున్నారు. విధులకు హాజరవని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం లేదని ఎంఈవోపై సభ్యులు ఆగ్ర హం వ్యక్తం చేశారు. బెల్‌తరోడా ఉన్నత పాఠ శాలలో కొన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయుల్లేక పదో తరగతి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నా రని సర్పంచ్ సాయినాథ్ పేర్కొన్నారు. భోసి ప్రాథమిక పాఠశాలలో గైర్హాజరవుతున్న ఉపా ధ్యాయుడిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని సర్పంచ్ ఆనంద్ ప్రశ్నించారు. కొలూరు జెడ్పీ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిని నియమిం చాలని సర్పంచ్ కాంతుల చంద్రకళ కోరారు. వార్షిక పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని ఎమ్మెల్యే ఎంఈవోకు సూచించారు.
- ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారద మాట్లాడుతూ మండలంలో 50 అంగన్‌వాడీ కేంద్రాలుండగా.. అందులో 11 కేంద్రాలకే సొంత భవనాలున్నా యని పేర్కొన్నారు. స్పందించిన ఎమ్మెల్యే కేం ద్రాలకు స్థలం కేటాయిస్తే భవనాలకు నిధులు మంజూరయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.
- ఎక్సైజ్ శాఖ సిబ్బంది సమావేశానికి రాగా.. ఎస్సై, సీఐలు ఎందుకు సమావేశానికి రాలే దని.. విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలవకుండా ఎలాంటి చర్యలు చేపడుతున్నారో సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే ఆదేశించారు. గైర్హాజరైన అధికారులకు నోటీసులు అందించాలని ఎంపీడీ వో శ్రీనివాస్‌రావ్‌కు సూచించారు. సర్పంచ్‌ల పదవీకాలం పూర్తవడంతో వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. పెండింగ్ బిల్లులు అందేలా చూస్తామని సర్పంచ్‌లకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాశెట్టి సాగరబాయి, పలువురు ప్రజాప్రతినిధు లు పాల్గొన్నారు.

మండలానికో ఎంఈవోను నియమించాలి

- లక్ష్మణచాంద సర్వసభ్య సమావేశంలో నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



లక్ష్మణచాందలో డీఈవోతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

లక్ష్మణచాంద: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే లా మండలానికో ఎంఈవోను నియమించాలని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి.. డీఈవో రవీందర్ రెడ్డిని ఫోన్‌లో కోరారు. బుధవారం మండల కేం ద్రంలో ఎంపీపీ అడ్వాల పద్మ అధ్యక్షతన లక్ష్మణచాంద మండల సర్వసభ్య సమావేశం నిర్వహిం చగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఈసందర్భం గా వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదిక లను చదివి విన్పించారు.

- ఇన్‌చార్జి ఎంఈవో మధుసూదన్ మాట్లాడుతూ మండలంలో 33 పాఠశాలలుండగా 11 పాఠశా లల్లో బాలురకు మూత్రశాలలు లేక ఇబ్బంది లు పడుతున్నారని తడబడుతూ చెప్పారు. తాను ఆరు మండలాలకు ఇంచార్జిగా వ్యవహ రిస్తున్నానని మధుసూదన్ పేర్కొనగా స్పందిం చిన ఎమ్మెల్యే వెంటనే డీఈవో రవీందర్‌రెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. మండలానికో ఎం ఈవోను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మల్ జిల్లా లో ఎన్ని పాఠశాలలున్నాయో.. ఏయే మౌలిక వసతులు కావాలో గురువారం వరకు వివరాలు అందించాలని కోరారు. ఈనెల 2న ఉమ్మడి జిల్లాలో పర్యటించే సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని కోర తానని పేర్కొన్నాడు. మల్లాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు లేడని సర్పంచ్ రవి తెలపడంతో సర్దుబాటు చేయా లని ఎంఈవోను ఆదేశించారు.
- ఏవో ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మండలం లో యాసంగిలో 10,721 ఎకరాల్లో వరి, 3,781 ఎకరాల్లో మొక్కజొన్న, 422 ఎకరాల్లో ఆయిల్ ఫాం పంట సాగవుతుందన్నారు. 7,160 మం దికి రైతుబంధు సాయం, 18 కుటుంబాలకు రైతుబీమా చెక్కులు అందించామన్నారు.
- పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రత్యూష మాట్లాడుతూ గత మూడు నెలల్లో 9,812 ఓపీ కేసులు, 456 ఐపీ కేసులు నమోదైనట్లు తెలిపారు. 30 పడ కల ఆసుపత్రి మంజూరు చేయాలని ఎంపీపీ కోరడంతో మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బదులిచ్చారు.

పొనికి మొక్కలు నాటాలి..

- కొయ్యబొమ్మలు తయారు చేసే వారి జీవ నాధారం దెబ్బతింటుందని.. బొమ్మల తయా రీకి ఉపయోగించే పొనికి మొక్కలను హరిత హారంలో భాగంగా నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే ఎఫ్‌ఆర్‌వో రాథోడ్ అవినాష్‌కు సూచించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామా లకు మిషన్ భగీరథ జలం సరఫరా అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అంత కుముందు ఎమ్మెల్యేను, సర్పంచ్‌లను సన్మానిం చారు. డీటీ గంగాధర్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీవో నసీరుద్దీన్, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నర్సారెడ్డికి కౌన్సిలర్ల నివాళి



నివాళులర్పిస్తున్న కౌన్సిలర్లు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షుడిగా పని చేసిన నర్సారెడ్డి చిత్రప టానికి బుధవారం కౌన్సిలర్లు నివాళులర్పిం చారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ మాట్లా డుతూ నర్సారెడ్డి మరణం నిర్మల్ నియోజక వర్గానికి తీరని లోటన్నారు. ఆయన చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకున్నారు. కౌన్సిలర్లు అయ్యన్నగారి రాజేందర్, గండ్రత్ రమణ, వేణు, సాజిద్, పోశెట్టి ఉన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

ఖానాపూర్: కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్ర ధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ అన్నారు. బు ధవారం ఐసీడీఎస్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లు, పంచా యతీ కార్మికులతో కలిసి సమ్మె నోటీసు అంద జేశారు. అనంతరం సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. శేఖర్, నాగరాజు, పోశెట్టి, స్వామి, రవి, లక్ష్మణ్, వనజ ఉన్నారు.

ఆర్‌ఏఎఫ్ బలగాల కవాతు



కవాతులో బలగాలు

భైంసాటౌన్: పట్టణంలోని పలు సమస్యాత్మక ప్రాంతాల్లో ఆర్‌ఏఎఫ్ (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) కేంద్ర బలగాలు బుధవారం సాయం త్రం కవాతు చేపట్టాయి. పట్టణ సీఐ రా జా రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ పోలీస్‌స్టేషన్ నుంచి కపడా మార్కెట్, మున్సిపల్ రోడ్డు, గాంధీ గంజ్, బస్టాండ్ మీదుగా ప్రధాన రోడ్డు వెం బడి కవాతు నిర్వహించారు. సీఐ మాట్లా డుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో భాగం గా ఆర్‌ఏఎఫ్ బలగాలతో కవాతు నిర్వహిం చినట్లు పేర్కొన్నారు. డిప్యూటీ కమాండెంట్ వినోద్ గోపి ఉన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



మెటీరియల్‌తో విద్యార్థులు

సర్సాపూర్(జి): మండల కేంద్రంలోని జెడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎంఐఎం పార్టీ జాతీయ అధ్య క్షులు అసదుద్దీన్ ఓవైసీ వారి సలర్–ఈ మి ల్లత్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధ వారం ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా అధ్య క్షులు, మున్సిపల్ మాజీ చైర్మన్ అజింబిన్ యహియా, ప్రధాన కార్యదర్శి సయ్యద్ మజర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హామీలు నెరవేరుస్తా

నిర్మల్‌రూరల్: ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తానని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లంగ్డాపూర్ గ్రామంలో పం చాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అందించే ఉపాధిహామీ నిధులతోనే గ్రామాల్లో రోడ్లు, డ్రెయినేజీలు, ఇతర పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ నాయకులు అంజుకుమార్ రెడ్డి, రావుల రాం నాథ్, అనిల్, జమాల్, విలాస్ పాల్గొన్నారు.

సన్మానం



సన్మానం పొందిన నాయకులు

కుభీర్:మండల కేంద్రంలో పంచాయతీ పాల కవర్గాన్ని బుధవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. వారి పదవీకాలం ముగుస్తు న్నందున సర్పంచ్ మీరా, ఉపసర్పంచ్ విక్ర మొద్దీన్, వార్డు సభ్యులను సన్మానించారు. ఈవో విజయ్, తదితరులున్నారు.

షీటీం సేవలపై అవగాహన

నిర్మల్‌టౌన్: ర్యాగింగ్ చేసినా, వేధింపులకు గురి చేసినా విద్యార్థినులు ఆందోళన చెంద కుండా 100కు డయల్ చేయాలని షీ టీం ఎస్సై సుమాంజలి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఈద్గాం ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థులకు షీటీం బృందం ఆధ్వర్యం లో పలు అంశాలపై అవగాహన కల్పించారు. 100కు డయల్, సీసీ కెమెరాలతో లాభాలు, బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, ఆన్‌లైన్ మోసా లు, గంజాయి నిర్మూలన, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి వివరించారు.

మండలస్థాయి చెకుముకి పరీక్షలు



పాక్‌పట్లలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

తానూరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం మం డలస్థాయి చెకుముకి పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈవో సుభాశ్ మాట్లాడుతూ ఈ పరీక్షలతో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొం దుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రతిభ కన బరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొం టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుడు సాయిబాబు, ఉపాధ్యాయులు వందన, మాధవ్‌రావ్, పీఆర్టీయూ మండల కార్యదర్శి గం గుల చిన్నన్న, తదితరులు పాల్గొన్నారు.

భైంసారూరల్: సృజనాత్మకతను వెలికితీసేందుకు చెకుముకి పరీక్షలు ఉపయోగపడుతాయని భైంసా ఆశ్రమోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణ మంజుల అన్నారు. బుధవారం జన విజ్ఞాన వేదిక జిల్లాశాఖ ఆధ్వర్యంలో మండలస్థాయి చెకుముకి పరీక్షలు పాఠశాలలో నిర్వహించారు. ప్రతిభ కన బరిచినవారికి ప్రశంసాపత్రాలు అందించారు. జన విజ్ఞాన వేదిక జిల్లాశాఖ ఉపాధ్యక్షులు ఏనుగు బాజారెడ్డి, గంగన్న, ఉపాధ్యాయులు రమణారావు, గంగాధర్, శ్రీనివాస్, దేవిదాస్‌లు ఉన్నారు.

ప్రతిభ కనబర్చిన పాక్‌పట్ల విద్యార్థులు

లక్ష్మణచాంద: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం సోన్ మండల స్థాయి చెక్‌ముకి పోటీలు నిర్వహించారు. మండలం లోని పాక్‌పట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థు లు వై.నిఖిల్, టి.వెంకటేశ్వర్లు ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వీరికి పాఠశాలలో ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయుడు ఎ.కృష్ణారావు, ఉపా ధ్యాయులు ప్రశంసాపత్రాలు అందించి అభినందిం చారు.

సాదాసీదాగా సోన్ సర్వసభ్య సమావేశం

లక్ష్మణచాంద: సోన్‌లోని రైతువేదికలో మండల స ర్వసభ్య సమావేశం బుధవారం సాదాసీదాగా నిర్వ హి ంచారు. ఎంపీపీ మానసరెడ్డి అధ్యక్షతన నిర్వ హించిన సమావేశానికి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి హాజరై వివిధ శాఖల అభివృద్ధిపై సమీక్ష చేశారు. ముందుగా ఎమ్మెల్యే మండలంలోని వివిధ గ్రా మాల లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఆరోగ్యశాఖపై సమీక్ష సమయంలో సోన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న ఆయుష్ డాక్టర్ వెంకటేశ్‌ను ఆస్పత్రిలో సిబ్బంది వివరాలు అడిగారు. ఎంబీబీఎస్ డాక్టర్ డెప్యూటే షన్‌లో ఉన్నాడని సమాధానమివ్వడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ లేకుండా చికిత్స ఎలా అందిస్తారని ప్రశ్నించగా.. డాక్టర్ శ్రీనివాస్‌కు అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఆస్పత్రికి రావడం లేదని వెంకటేశ్ సమాధానమిచ్చారు. వెం టనే ఎమ్మెల్యే డీఎంహెచ్‌వోకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. సోన్ పీహెచ్‌సీలో వైద్యుడు ఉండే లా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వోకు సూచిం చారు. తహసీల్దార్ శివరాజ్, ఎంపీడీవో మోహన్ రెడ్డి, ఎంపీవో ఖలీల్ అహ్మద్, సర్పంచ్‌లు,ఎంపీటీ సీలు, అధికారులు పాల్గొన్నారు.

సీఎం సభకు నాయకులు తరలిరావాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



కడెం: పాఠశాల భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు బొజ్జు, విజయ రమణారావు

కడెం: ఇంద్రవెల్లిలో ఈనెల 2న నిర్వహించే సీఎం రేవంత్‌రెడ్డి సభకు కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఖానాపూర్ ని యోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయర మణరావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం నచ్చన్ ఎల్లాపూర్ పంచాయతీ పరిధిలోని పెత్తర్పు గ్రామం లో పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఎంపీపీ అలెగ్జాండర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి, సర్పంచ్ బొడ్డు గంగన్న, మండలాధ్యక్షుడు మల్లేశ్, కడెం, దస్తురాబాద్, పెం బి మండలాల నాయకులు పాల్గొన్నారు.

ఖానాపూర్: ఇంద్రవెల్లిలో ఈనెల 2న నిర్వహించే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగసభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దయానంద్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇంద్రవెల్లి నుంచి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల శంఖారావం మోగించను న్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను సీఎం దృ ష్టికి తీసుకెళ్తామని.. కార్యకర్తలు తరలిరావాలని కోరారు. సమావేశంలో షబ్బీర్‌పాషా, నిమ్మల రమేశ్, చిన్నం సత్యం, యూసుఫ్‌ఖాన్, తోట సత్యం, మజీద్, అమానుల్లాఖాన్, జంగిలి శంకర్, జహీర్ అహ్మద్, రాంచందర్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న టీజేఎస్ నాయకులు

భైంసాటౌన్: పట్టణంలోని ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనం ఎదుట తెలంగాణ జనసమితి ఆధ్వర్యంలో బుధవారం మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తమ అవినీతిని చట్టసభల్లో నిలదీస్తారనే భయంతో గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రూ.కోట్లు ఖర్చు పెట్టి ఆయన ఓటమికి పని చేశార న్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వారిని ఎమ్మె ల్సీగా ఎన్నిక చేస్తే కోర్టును తప్పుదోవ పట్టిస్తూ ఎన్నికను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. బీఆర్ ఎస్ నేతలు పద్ధతి మార్చుకోకుంటే ఎంపీ ఎన్నికల్లో నూ ఓటమి తప్పదన్నారు. కార్యక్రమంలో అలిం ఖాన్, తులసీరామ్, విశ్వనాథ్ నాయక్, సతీశ్, మిన్ను, సునీల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పట్టణాధ్యక్షుడిగా సుధాకర్

ఖానాపూర్: ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడిగా ఎర్ర సుధాకర్ బుధవారం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పాలెపు సుదర్శన్ తెలిపారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షుడు బండారు విశ్వ నాథంతోపాటు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు గన్నారపు రాజేందర్, పట్టణ అధ్యక్షుడు జితేందర్, మాజీ అధ్యక్షుడు జలేందర్, జిల్లా కార్యదర్శి ప్రభాకర్ వ్యవహరించారు. అనంతరం నూతన అధ్యక్షుడిని ఘనంగా సన్మానించారు.

సన్మానం

ముధోల్: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఈవో పోతన్న సన్మానించారు. కార్యక్రమంలో ఆష్ట సర్పంచ్ సు కన్య రమేశ్, జూనియర్ అసిస్టెంట్ అనూష తదిత రులు పాల్గొన్నారు.

మామడ: మండల కేంద్రంలో మామడ సర్పంచ్, వార్డుసభ్యులను బుధవారం ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్, ఎంపీఓ గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు సన్మానం

ఖానాపూర్: పట్టణంతోపాటు మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఇటీవల కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచారు. బుధవారం విద్యార్థులను ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. బీర్నంది జెడ్పీఎస్ఎస్‌లో నాగచై తన్య, రమేశ్, రిశ్వంత్, అక్షర్‌ను హెచ్ఎం రమేశ్, కరాటే మాస్టర్ మనోహర్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ భూమేశ్ సన్మానించారు. పట్టణంలోని ఏసీఈ పాఠ శాల విద్యార్థులు జి.తేజస్విని, కావ్య, ఎస్.తే జస్విని, లక్ష్మీనారాయణను ప్రిన్సిపాల్ వెంకటేశ్, కరాటే మాస్టర్లు సన్మానించారు.

ప్రత్యేక తరగతులు పరిశీలన

కుంటాల: పట్టుదల, ప్రణాళికతో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈవో ముత్యం అన్నారు. బుధవారం మండలంలోని లింబా(కే) జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులను పరిశీలించారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఉపా ధ్యాయులకు పలు సూచనలు చేశారు. వారి వెంట హెచ్ఎం మిట్టపల్లి నర్సయ్య తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భైంసాటౌన్: పట్టణంలోని ఏపీస్పీ కార్యాలయంలో కాంతిలాల్‌పాటిల్ బుధవారం కాలెండర్ ఆవిష్క రించారు. సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా.కొప్పుల విజయ్‌కు మార్ ఆదేశాల మేరకు రాష్ట్ర, స్థానిక సభ్యుల ఆధ్వ ర్యంలో కాలెండర్ ఆవిష్కరించారు. కౌన్సిల్ సౌత్ ఇండియా చైర్మన్ హన్మాగౌడ్, రాష్ట్ర ఎడ్యుకేషనల్ చైర్మన్ చింతల పురుషోత్తందాస్, ముధోల్ తాలుక, భైంసా, కుభీర్ సభ్యులు కె.లక్ష్మీనారాయణ, కదం వినాయక్ ప్రసాద్ పాటిల్, సాప పండరి ఉన్నారు.

రేపు ఆర్ఎస్ఎస్ నగర మహాసంఘ్

నిర్మల్‌ఖిల్లా: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఈనెల 2న 'నగర మహాసంఘ్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆర్ఎస్ఎస్ నగర సంఘ సంచాలక్ డాక్టర్ తుమ్మల ప్రమోద్ చంద్రారెడ్డి తెలిపారు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి శతాబ్ది ఉత్సవాల వైపు ముందడుగు వేస్తున్న తరుణంలో జిల్లా కేంద్రంలోని 15 బస్తీ ల్లో.. ప్రతి బస్తీలో రెండు శాఖలు అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. శుక్ర వారం జిల్లా కేంద్రంలోని బాలాజీవాడలోని దేవరకోట దేవస్థానం మైదానంలో ఉదయం 6:30 నుంచి ఈ కార్యక్రమం కొనసాగుతుంద న్నారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, ఆసక్తి కలిగిన వారు రావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

ముధోల్: మండల కేంద్రంలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మ రమ్మతుల దృష్ట్యా ఉదయం 10 నుంచి సాయం త్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు.

వైద్యులకు సన్మానం

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్‌లో గత నెల 12న మామ, అల్లుళ్లపై జరిగిన దాడి లో మామ మృతి చెందగా అల్లుడు తీవ్రంగా గాయపడగా చికిత్స అందించి ప్రాణాలు కాపా డారు నిర్మల్ జనరల్ ఆసుపత్రి వైద్యులు. సదరు వ్యక్తి బుధవారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి, పట్టణ సీఐ పురుషోత్తం ఆస్పత్రి సిబ్బందిని సన్మానించారు. ఆసుపత్రి సూప రిటెండెంట్ సునీల్ కుమార్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ భీంరావు, సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

భైంసాటౌన్: పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్‌రావు పటేల్ నివాసంలో తా నూరు, ముధోల్ మండలాల్లోని నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ కం డువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కా ర్యక్రమంలో నాయకులు ఓంప్రకాశ్ లడ్డా, రాం చందర్, శంకర్‌చంద్రే తదితరులు ఉన్నారు.

నిరంతరాయంగా సదరం సేవలు



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావ్ పటేల్

భైంసా: నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరాయం గా సదరం సేవలు అందించే ఏర్పాట్లు చేస్తామని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ అన్నారు. బుధవారం భైంసాలో ఎమ్మెల్యే సదరం క్యాంపు ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సదరం సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఏయే ఇబ్బందులున్నా.. వైద్యు లను సంప్రదించాలని సూచించారు. అనంతరం తరలివచ్చిన పలువురు సదరం క్యాంపులో వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

కళాశాల భవన నిర్మాణ పనులు ప్రారంభించాలని వినతి

తానూరు: మండల కేంద్రానికి మంజూరైన ప్ర భు త్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేలా చూడాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు ఎమ్మెల్యే రామారావ్ పటే ల్‌కు బుధవారం వినతిపత్రం అందించారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల కిందట భవన నిర్మాణానికి రూ.1.10 కోట్లు మంజూరైనా పనులు ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. సౌకర్యాల్లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వివరించ గా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుం టామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు నివాళి



ఖానాపూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో శేఖర్, డిప్యూటీ తహసీల్దార్, వి.గంగాధర్, సర్పంచ్‌లు, తదితరులున్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో గద్దర్ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దయానంద్, శేషాద్రి, అశోక్, మీర్జాబేగ్, రాజేశ్వర్, నబీ, తదితరులు ఉన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి



కాలనీలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నిర్మల్‌టౌన్: శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పట్టణ సీఐ పురుషోత్తం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మహాలక్ష్మి వాడలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ నేరాల నియంత్రణ, అవాంఛనీయ ఘటనలు జరగ కుండా కాలనీల్లో తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అపరిచితులు ఫోన్ చేస్తే ఓటీపీలు, బ్యాంకు వివరాలు చెప్పవద్దన్నారు. అనుమానితు లు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వాహనదారులు ధ్రువపత్రాలు వెం ట ఉంచుకోవాలని పేర్కొన్నారు. మైనర్లకు వాహ నాలు ఇవ్వద్దని హెచ్చరించారు. కాలనీలో సీసీ కెమె రాలు ఏర్పాటు చేసుకుంటే రక్షణ ఉంటుందన్నారు. ఇందులో పట్టణ ఎస్సై రాజేశ్వర్‌గౌడ్, ఏఎస్సై బాబారావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అవగాహన

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని వశిష్ఠ పాఠశాలలో బుధవారం ట్రాఫిక్ పోలీసులు రోడ్డు భద్రత నిబం ధనలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ట్రాఫిక్ ఎస్సైలు రాజశేఖర్, సాయికృష్ణ మాట్లా డారు. రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్త లను విద్యార్థులకు వివరించారు. అమ్మానాన్నలకు నిబంధనలు వివరించాలని సూచించారు.

వైన్స్ తరలించాలని కలెక్టర్‌కు వినతి

సారంగపూర్: మండలంలోని చించోలి(బి) ఎక్స్‌రోడ్డుపై శివాజీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన వైన్స్‌ను తరలించాలని అంబేద్కర్ యువజన సంఘం నాయ కులు బుధవారం నిర్మల్‌లో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌కు వినతిపత్రం అందజే శారు. ఈసందర్భంగా యువజన సంఘం ఆ గ్రామ అధ్యక్షుడు మురళీధర్ మాట్లాడుతూ నిర్మల్ మండలంలోని భాగ్యనగర్, మామడ మండలం దిమ్మదు ర్తి గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు జరిగిన ఘటనలను కలెక్టర్‌కు వివరిం చారు. చించోలి(బి) ఎక్స్‌రోడ్డు వద్ద అంబేద్కర్ విగ్రహం పక్కనే మద్యం షాపు ఏర్పాటు చేశారన్నారు. దీనికి కూతవేటు దూరంలోనే జ్యోతిబాపూలే గురుకు లం, మైనార్టీ గురుకులం, శ్రీకృష్ణుడి ఆలయాలున్నట్లు తెలిపారు. స్పందించిన కలెక్టర్ సదరు వైన్స్ వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఆ సంఘం నాయకులు శ్రీనివాస్, దినేశ్, చంద్రశేఖర్, రజనీకాంత్, ప్రేమ్‌కుమార్, రవీందర్, జయసూర్య, క్రాంతి తదితరులు ఉన్నారు.